LVPEI
So that all may see
L V Prasad Eye Institute

పత్రికా ప్రకటన

## ఎల్విపిఇఐలో హరిరాం మోతుమల్ నస్తా & రేణు హరిరాం నస్తా ఆఫ్థాల్మిక్ ప్లాస్టిక్ సర్జరీ కేంద్ర ప్రారంభం

*ఎల్విపిఇఐలో మరింత బలపడిన ఆఫ్థాల్మిక్ ప్లాస్టిక్ సేవలు*

- కాలిఫోర్నియాలోని ఫ్రెమాంటుకు చెందిన శ్రీమతి రిషా కిలారు మరియు డా గంగాధర్ ప్రసాద్ కిలారు ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ హైదరాబాద్ ప్రాంగణంలోని ఆఫ్థాల్మిక్ ప్లాస్టిక్ సర్జరీ కేంద్రానికి తమ మద్దతునిస్తున్నారు.
- కేంద్రం శ్రీమతి రిషా కిలారు తల్లితండ్రుల గౌరవార్థం ఇప్పుడు 'హరిరాం మోతుమల్ నస్తా & రేణు హరిరాం నస్తా ఆఫ్థాల్మిక్ ప్లాస్టిక్ సర్జరీ కేంద్రం'గా పేరు మార్పు.
- ఆఫ్థాల్మిక్ ప్లాస్టిక్ వైద్య, విద్య మరియు పరిశోధనా కార్యకలాపాలను మరింత పటిష్టం చేసి, స్థాయిని పెంచుతున్న ఎల్విపిఇఐ

**హైదరాబాద్, సెప్టెంబర్ 10, 2022:** ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ కల్లం అంజిరెడ్డి ప్రాంగణంలోని సమగ్ర అత్యాధునిక ఆఫ్థాల్మిక్ ప్లాస్టిక్ సర్జరీ కేంద్రానికి ఇప్పుడు 'హరిరాం మోతుమల్ నస్తా & రేణు హరిరాం నస్తా ఆఫ్థాల్మిక్ ప్లాస్టిక్ సర్జరీ సెంటర్' పేరు పెట్టబడింది. శ్రీమతి రిషా కిలారు మరియు ఫ్రెమాంటులో ప్రాక్టీసు చేస్తున్న ప్లాస్టిక్ సర్జన్ డా గంగాధర్ ప్రసాద్ కిలారు ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థలోని ఆఫ్థాల్మిక్ ప్లాస్టిక్ సేవలను మరింత పటిష్టం చేసి, స్థాయిని పెంచడానికి తమ మద్దతును అందించారు. వారి మద్దతుకు గుర్తింపుగా, శ్రీమతి రిషా కిలారు తల్లిదండ్రుల గౌరవార్థం ఈ కేంద్రానికి వారి పేరు పెట్టారు.

ప్లాస్టిక్ సర్జరీలో ఒక అత్యంత ప్రత్యేక రూపమైన ఆఫ్థాల్మిక్ ప్లాస్టిక్ సర్జరీ నేత్ర వైద్యశాస్త్రంలో ఒక ప్రత్యేక విభాగం. ఇది వైకల్యాలు, కణుతులు, ఆర్బిటల్ పగుళ్లు (కనుగుడ్డు చుట్టూ ఉన్న ఎముకలలో ఒక ఎముకలో పగులు వచ్చినప్పుడు) మరియు కంటి చుట్టూ ఉన్న నిర్మితుల సౌందర్య సమస్యలతో వ్యవహరిస్తుంది. నేత్ర వైద్యశాస్త్రంలోని ఈ విభాగం సకాల జోక్యాలతో చూపును మరియు ప్రాణాన్ని కాపాడటమేకాక, వ్యక్తుల ముఖ మరియు కంటి సంబంధిత ఆకారాన్ని మెరుగుపరుస్తుందికూడా.

ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ గత రెండు దశాబ్దాలుగా ఆఫ్థాల్మిక్ ప్లాస్టిక్ సేవలను అందిస్తున్నది. ఇన్ని సంవత్సరాలుగా ఈ సేవలనుంచి 20,000కు పైగా ప్రజలు ప్రయోజనం పొందారు. అనుభవజ్ఞులైన ఆఫ్థల్మాలజిస్టులు మరియు ఆప్టోమెట్రిస్టులచే నిర్వహించబడుతున్న ఎల్విపిఇఐలోని అత్యాధునిక ఆఫ్థాల్మిక్ ప్లాస్టిక్ కేంద్రంలో కనురెప్పలు, ఆర్బిట్ (కంటిగుంటలోని ఎముకలు), లాక్రిమల్ వ్యవస్థ (కంటినీటి వాహిక వ్యవస్థ, నుదురు మరియు ముఖ్య మధ్య ప్రాంతంతోసహా కంటి చుట్టూ నిర్మితుల సంబంధిత అనేక రకాల కంటి సమస్యలకు చికిత్స చేయడానికి ప్రాధమికాలనుంచి ఆధునిక (నావిగేషన్-గైడెడ్ మరియు 3డి ఇంప్లాంట్

LVPEI
So that all may see
L V Prasad Eye Institute

శస్త్రచికిత్సలతో సహా) సంరక్షణను అందించడానికి సంసిద్ధత ఉన్నది. ఈ విభాగం నిర్వహిస్తున్న అత్యంత సాధారణ కంటి సమస్యలలో వాలిపోతున్న కనురెప్పలు, పిల్లలలో మరియు పెద్దవారిలో కంటినీరు (కన్ను స్రవించడం), పెరియోక్యులర్ (కనుగుడ్డు పరిసరాలు) మరియు ముఖ్య సౌందర్య సమస్యలు, థైరాయిడ్ కంటి వ్యాధి, మరియు కంటి కణుతులు (కంటి కాన్సర్) ఉన్నాయి.

ఎల్వీపిఇఐలోని ఆప్థాల్మిక్ ప్లాస్టిక్ కేంద్రంలో ఒక అంకితమైన ప్రోస్థటిక్ క్లినిక్ కూడా ఉన్నది. గాయంతో పాటు కాన్సర్లవంటి కొన్ని రుగ్మతలు కన్ను పోవడం లేదా తొలగించడానికి దారితీయవచ్చు. చూపు పునరుద్ధరించలేకపోయినప్పటికీ, సముచితమైన మార్పులు చేసిన కృత్రిమ కళ్లద్వారా (ప్రోస్థెసిస్) రూపాన్ని దాదాపు సాధారణస్థితికి తీసుకురావచ్చు. భారతదేశంలో నల్ల ఫంగస్ (మ్యూకోర్మైకోసిస్) సంఖ్య గణనీయంగా పెరిగిన కోవిడ్-19 రెండవ తరంగంలో విభాగం ఒక కీలక పాత్ర వహించింది. 2021-2022 మధ్యకాలంలో మొత్తం 1090 మ్యూకోర్మైకోసిస్ కేసులకు ఎల్వీపిఇఐలో చికిత్స చేసారు. సమయానుగత చికిత్సతో 96% కేసులలో కన్నును రక్షించగలిగారు మరియు 74% కేసులలో కన్ను మరియు చూపూ రెండింటినీ రక్షించగలిగారు. బృందం పరిశోధన మరియు సామాజిక కార్యక్రమాలలో క్రియాశీలకంగా పాల్గొంటున్నారుకూడా.

“మా ఆప్థాల్మిక్ ప్లాస్టిక్ వైద్య, విద్య మరియు పరిశోధనా కార్యకలాపాలను మరింత పటిష్టం చేయడానికి మరియు స్థాయిని పెంచడానికి మాకు సహాయపడే వారి ఉదార మద్దతునిచ్చిన శ్రీమతి రిషా కిలారు మరియు డా గంగాధర్ ప్రసాద్ కిలారులకు మా హృదయపూర్వక ధన్యవాదాలు,” అన్నారు **డా స్వాతి కలికి, విభాగాధిపతి, ఆప్థాల్మిక్ ప్లాస్టిక్ సేవలు, ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ.**

**ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ:** 1987 సంవత్సరంలో స్థాపించబడిన, అంధత్వ నివారణకై ప్రపంచ ఆరోగ్య సంస్థ సహకార కేంద్రమయిన ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ (ఎల్వీపిఇఐ) ఒక సమగ్ర నేత్ర ఆరోగ్య సౌకర్యం. తన కార్యనిర్వహణకై ఎల్వీపిఇఐలో పది క్రియాశీల విభాగాలున్నాయి – వైద్య సేవలు; విద్య; పరిశోధన; దృష్టి పునరావాసం; గ్రామీణ మరియు సామాజిక నేత్ర ఆరోగ్యం; నేత్రనిధి; అనుకూలవాదన మరియు విధాన ప్రణాళిక; సామర్థ్య నిర్మాణం; ఆవిష్కరణ మరియు ఉత్పాదన అభివృద్ధి. ఎల్వీపిఇఐ నేత్ర సంరక్షణా వ్యవస్థలో భారతదేశంలోని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఒడిషా మరియు కర్ణాటక రాష్ట్రాలలో విస్తరించిన 260+ కేంద్రాలున్నాయి. సమాజంలోని అన్ని వర్గాలకీ సమానమైన మరియు నాణ్యమైన నేత్ర సంరక్షణ అందజేయడం సంస్థ లక్ష్యం.గ్రామాలనుంచి నగరంవరకూ సమాజంలోని అన్ని వర్గాలనూ ఆవరిస్తున్న ఎల్వీపిఇఐ ఐదు-శ్రేణుల ‘నేత్ర ఆరోగ్య పిరమిడ్’ నమూనా ఉన్నతమైన నాణ్యతగల మరియు సమగ్రమైన – నివారణ, చికిత్స మరియు పునరావాసం – నేత్ర సంరక్షణ అందరికీ అందిస్తున్నది. ఇది 3 కోట్ల 41 లక్షలకు పైగా ప్రజలకు సేవచేసింది. అవసరమైన సంరక్షణ క్లిష్టతతో సంబంధంలేకుండా అందులో 50% పూర్తిగా ఉచితం.